తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చడం..
# డైనమిక్
25 / 01 / 2024 , గురువారం
|| BREAKING NEWS | POLITICS ||
ENTERTAINMENT & Much More
https://epaper.telanganaveena.com/
4PM


# నాన్న పేరును జగన్ చెడగొట్టాడు

**తెలంగాణ వీణ , డైనమిక్ :** ఏపీ ముఖ్యమంత్రి, తన అన్న జగన్ పై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నిప్పులు చెరిగారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో వైఎస్సార్ ఆనవాళ్లు కనిపించడం లేదని ఆమె అన్నారు. సంక్షేమ పథకాలకు జగన్ తూట్లు పొడిచారని చెప్పారు. రాజశేఖరరెడ్డి పాలనకు, జగన్ పాలనకు పొంతనే లేదని అన్నారు.





నాన్న పేరును జగన్ పూర్తిగా చెడగొట్టాడని మండిపడ్డారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేశాడని అన్నారు. తనకు వ్యక్తిగతంగా నష్టం చేసినా... ప్రజలకు మేలు చేస్తాడని భరించానని... అయినా అలా జరగలేదని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్ట్ అనేది వైఎస్సార్ కల అని షర్మిల చెప్పారు. 1941లోనే దాన్ని నిర్మించాలనుకున్నప్పటికీ ఏ నాయకుడు సాహసం చేయలేదని అన్నారు. వైఎస్సార్ సీఎం అయిన 6 నెలల్లోనే పోలవరం ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేశారని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ పై జగన్ ఏం సమాధానం చెపుతారని ప్రశ్నించారు. 2021లో పోలవరంను పూర్తి చేస్తానని చెప్పిన జగన్... ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. వైఎస్ ప్రభుత్వంలో వ్యవసాయం పండుగైతే... ఇప్పుడు దండగ అని అన్నారు. జగన్ ఒక నియంత మాదిరి పెద్దపెద్ద కోటలు కట్టుకున్నారని షర్మిల విమర్శించారు. ఎమ్మెల్యేలకు కూడా ఆయన కనిపించరని దుయ్యబట్టారు. ఎంతో మంది కష్టపడి, త్యాగాలు చేస్తేనే జగన్ సీఎం అయ్యాడని చెప్పారు. పక్కన ఉన్న అందరినీ దూరం చేసుకుంటున్నాడని అన్నారు. వైఎస్ ప్రభుత్వానికి, జగన్ ప్రభుత్వానికి నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని చెప్పారు. జగన్ కోసం రాజీనామా చేసిన 18 మందిలో ఎంత మందిని మంత్రులను చేశాడని ప్రశ్నించారు.

# పాడి కౌశిక్ రెడ్డిపై గవర్నర్ గరం

- పాడి కౌశిక్ రెడ్డిపై గవర్నర్ సీరియస్
- పేరు ప్రస్తావించకుండానే ఫైర్
- ఎన్నికల ప్రచారంలో చేసిన కామెంట్లపై మండిపాటు



**తెలంగాణ వీణ , హైదరాబాద్ :** బీఆర్ ఎస్ పార్టీకి చెందిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ సీరియస్ అయ్యారు. ఆయన పేరు డైరెక్ట్‌గా ప్రస్తావించకుండానే తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లను ఉద్దేశించి పాడి కౌశిక్ రెడ్డి చేసిన కామెంట్స్‌ను ఓటర్స్ డే సందర్భంగా గవర్నర్ ప్రస్తావించారు. ఓటు వెయ్యకపోతే కుటుంబంతో కలిసి ఆత్మహత్య చేసుకుంటానన్న పాడి కౌశిక్ కామెంట్స్‌పై గవర్నర్ మండిపడ్డారు. అలాంటి వాళ్లపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. హైదరాబాద్ జేఎన్టీయూలో జరిగిన జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఓట్' అనే పుస్తకాన్ని గవర్నర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన ఆమె.. ఓటు వేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత, హక్కు అని గుర్తు చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి అండగా ఉండటం తన బాధ్యత అని తెలిపారు. పోలింగ్ రోజు ఇచ్చే సెలవును ఎంజాయ్ చేయటానికి కాకుండా ఓటు హక్కు కోసం వాడుకోవాలని సూచించారు.సాధారణ పౌరుడిని అసాధారణ శక్తిగా చేసేదే ఓటు హక్కు అని గుర్తు చేశారు. విదేశాలకు వెళ్లేందుకు వీసా కోసం లైన్‌లో ఉంటారు. అలాగే ఓటు కోసం కూడా లైన్‌లో ఉండాలని యువతకు గవర్నర్ సూచించారు. అభ్యర్థులను పూర్తిగా విశ్లేషించి.. ఎవరైతే ప్రజాస్వామ్యానికి, ప్రజలకు మేలు చేస్తారో అలాంటే వారికే ఓటు వేయాలన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేరు ప్రస్తావించకుండానే ఆయనపై సీరియస్ అయ్యారు. 'ఓటు వేయకపోతే ఆత్మహత్య చేసుకుంటానని.. ఓ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. ఎన్నికలను ప్రభావితం చేసే అభ్యర్థుల వ్యాఖ్యలపై ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలి. అని గవర్నర్ కోరారు. ఓటర్లను ఎవరూ ఒత్తిడి చేయొద్దని.. ఓటు అనేది ప్రధాన ఆయుధం అని చెప్పారు. ప్రజాస్వామ్యం బతకాలి అంటే ప్రతి ఒక్కరూ విధిగా ఓటు వేయాలని తెలిపారు.కాగా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన పాడి కౌశిక్ రెడ్డి కీలక కామెంట్స్ చేసారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు ఓ రోడ్ షోలో పాల్గొన్న కౌశిక్ రెడ్డి.. 'ఓటు వేసి దీవిస్తే జైత్రయాత్ర.. గెలిపించకపోతే మా కుటుంబ సభ్యుల శవయాత్ర' అని సంచలన కామెంట్స్ చేశారు. ఆయన చేసిన ఆ కామెంట్స్ అప్పట్లో సంచలనంగా మారాయి. ఆ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్తి ఈటల రాజేందర్‌ను ఓడించి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

# అయోధ్య రామయ్య భక్తులకు అలర్ట్

- దర్శనం వేళల్లో మార్పులు
- భక్తుల రద్దీ దృష్ట్యా నిర్ణయం



**తెలంగాణ వీణ , డైనమిక్ :** అయోధ్య భవ్య మందిరంలో బాల రాముడు కొలవుదీరాడు. బాలక్ రామ్ విగ్రహ ప్రాణ ప్రతిష్ట అనంతరం ఈ నెల 23 నుంచి సాధారణ భక్తులకు దర్శన ప్రవేశం కల్పించిన సగంతి తెలిసిందే. కాగా మొదటి రోజు ఏకంగా 5 లక్షలకు పైగా భక్తులు అయోధ్య రామయ్యను దర్శించుకున్నారు. చాలా మంది భక్తులు అయోధ్యకు వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అయోధ్య వెళ్లే భక్తులకు రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అలర్ట్ జారీ చేసింది. అయోధ్య రామయ్య దర్శన వేళల్లో మార్పులు చేసింది. ఇంతక ముందు ఉదయం 7 –11.30 గంటల వరకు; మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 7 గంటల వరకు ఉన్న సమయాలను మార్చింది. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటున్నందున ఇక నుంచి ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు భక్తులు దర్శనాలు చేసుకునేందుకు వీలు కల్పించారు.

**వీవీఐపీ దర్శనాలు రద్దు..**

ఆలయంలో దర్శనాలకు అవకాశం కల్పించినప్పటి నుంచి లక్షల్లో భక్తులు అయోధ్యకు వచ్చి చేరుతున్నారు. దీంతో అప్రమత్తమైన అధికారుల అయోధ్యకు వచ్చే.. విమానాలు, బస్సులు, రైళ్ల సర్వీసులను తగ్గించారు. కానీ భక్తులు ప్రైవేటు వాహనాల్లో భారీగా అయోధ్యకు చేరుకుంటున్నారు. అయోధ్యకు వచ్చే సెలబ్రేటీలు, వీఐపీలకు స్పాట్ దర్శనాలు రద్దు చేశారు. వారు వారం ముందే సమాచారం అందించాలని, ప్రస్తుతం భక్తుల రద్దీ దృష్ట్యా వీఐపీలకు ఎటువంటి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేయలేమని ట్రస్ట్ సభ్యులు వెల్లడించారు. అయోధ్యకు వచ్చే వీవీఐపీలు వారం ముందు రాష్ట్ర ప్రభుత్వానికి గానీ, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టుకు గానీ తెలియజేయాలని యూపీ సీఎం యోగి ఆధిత్యనాథ్ సూచించారు.

"దేశం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు అయోధ్యకు తరలివస్తున్నారు. బాల రాముడి దర్శనం కోసం ఆసక్తిగా ఉన్నారు. కానీ వీఐపీలు వారి రాకకు సంబంధించి స్థానిక అధికారులకు తెలియజేయటం మంచిది. భక్తుల రద్దీ దృష్ట్యా.. వారం ముందుగా చెబితే సరైంది. మా ప్రభుత్వానికి గానీ.., శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ గానీ సమాచారం ఇవ్వాలి. అలా అయితే వారి పర్యటనను షెడ్యూల్ చేసే వీలుటుంది. క్యూలో ఉన్న వృద్ధులు, చిన్నారులు, మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి." అని ముఖ్యమంత్రి యోగి ఓ ప్రకటనలో వెల్లడించారు.

**తొలిరోజు హుండీ ఆదాయం రూ.3.17కోట్లు..**

ఇక అయోధ్యకు తొలిరోజు భారీగా విరాళాలు వచ్చాయి. వాటిని లెక్కించడానికి రెండు రోజుల సమయం పట్టగా.. వాటి విలువ 3. 17 కోట్లు ఉన్నట్లు ప్రకటించారు. తొలి రోజు దాదాపు 5 లక్షల మంది భక్తులు రామయ్యను దర్శించుకున్నారు. భక్తులు కానుకలు సమర్పించటానికి ఆలయ ప్రాంగణంలో మొత్తం 10 హుండీలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా తొలి రోజు రూ. 3.17 కోట్ల ఆదాయం వచ్చింది. ఇక రెండో రోజు (జనవరి 24) సాయంత్రం వరకు 2.5 లక్షల మంది భక్తులు రామయ్యను దర్శించుకున్నారు. ఈ వారం రోజులు భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఛాన్స్ ఉందని ఆలయ ట్రస్ట్ అధికారులు తెలిపారు.

# జై భారత్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేసిన లక్ష్మీనారాయణ




**తెలంగాణ వీణ , డైనమిక్ :** సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ ఇటీవల జై భారత్ నేషనల్ పార్టీ పేరిట రాజకీయ పార్టీ స్థాపించిన సంగతి తెలిసిందే. ఏపీలో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని కొన్ని రోజుల కిందట ప్రకటించిన లక్ష్మీనారాయణ, నేడు తమ పార్టీ మేనిఫెస్టో విడుదల చేశారు.

